ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.08.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఈ రోజు నుంచి నాలుగు రోజుల పాటు జపాన్ లో పర్యటిస్తున్నారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ రష్యా పర్యటనలో ఆ దేశ అగ్ర నాయకత్వంతో ఈ రోజు చర్చలు జరుపుతారు.
2. H1 N1 వైరస్ లో కొత్త రకం ఏది వెలుగు చూడలేదని ఆందోళన చెందవలసిన అవసరం లేదని భారత వైద్య పరిశోధనా సమితి స్పష్టం చేసింది.
3. భారతీయ కళలు, సాంప్రదాయాలు మన దేశాన్ని 21 శతాబ్దంలో ప్రపంచ వేదికపైన సగౌరవమైన స్థానంలో నిలబెట్టాయని అస్సాం ముఖ్యమంత్రి సర్వానంద సోనోవాల్ అన్నారు.
4. శ్రీలంకతో కొలంబొలో జరుగుతున్న రెండో టెస్ట్ లో భారత్ ఈ రోజు రెండో రోజు 5 వికెట్ల నష్టానికి 300 పరుగులతో తన మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ పునఃప్రారంభిస్తుంది.

-------------------------

**GOYAL JAPAN VISIT**

భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద వ్యాపార ప్రతినిధి బృందానికి నేతృత్వం వహిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేటి నుంచి ఈ నెల 27 వరకు నాలుగు రోజుల పాటు జపాన్ పర్యటనలో భాగంగా టోక్యో, నగూయా, ఒసాకా నగరాలను సందర్శించనున్నారు. తయారీ రంగం, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, ఉక్కు, ఆటోమోటివ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్ స్టార్టప్‌లతో సహా వివిధ రంగాలకు చెందిన 200 మందికి పైగా వ్యాపార ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. భారత్-జపాన్ దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక, గ్లోబల్ భాగస్వామ్యానికి ఇరు దేశాలు ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ పర్యటన అద్దం

పడుతోందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. టోక్యోలో పీయూష్ గోయల్ జపాన్‌లోని ప్రముఖ పారిశ్రామిక దిగ్గజాలు, అగ్రగామి సంస్థల ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే 1,500లకు పైగా ప్రముఖ జపనీస్ కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే అత్యున్నత వేదిక 'కైడాన్‌రెన్'తో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. జపాన్ ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి అకాజావా ర్యోసేయ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే మంత్రి గోయల్.. జపాన్ ప్రభుత్వ, పార్లమెంటు సీనియర్ సభ్యులను కలుసుకుంటారు. అంతేకాకుండా జపాన్‌లోని భారతీయ ప్రవాస సంఘంతోనూ సంభాషిస్తారు. ఒసాకాలో జరిగే ఇన్వెస్టర్స్ అండ్ బిజినెస్ రోడ్‌షోతో ఈ పర్యటన ముగుస్తుంది. ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక, వినియోగదారుల రంగాలకు చెందిన ప్రముఖ జపనీస్ కంపెనీలతో ఆయన సమావేశమై, భారతదేశ తయారీ రంగం, క్లీన్ ఎనర్జీ, వినియోగ మార్కెట్లలో ఉన్న అవకాశాలను వివరిస్తారు. వివిధ రంగాలకు చెందిన 200 మందికి పైగా ప్రతినిధులతో కూడిన ఈ అపూర్వమైన వ్యాపార బృంద పర్యటన ద్వారా ద్వైపాక్షిక వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు మరింత ఊపందుకుంటాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఆత్మనిర్భర్ భారత్ 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధన లక్ష్యాలకు అత్యంత కీలకమైన హై-టెక్ తయారీ, తరం నాటి పరిశ్రమల రంగాలలో నూతన సహకార మార్గాలకు ఈ పర్యటన ద్వారాలు తెరుస్తుందని వెల్లడించింది.

**NSD**

---------------------------

**EVE JAISHANKAR-RUSSIA VISIT**

రష్యాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాస్కో చేరుకున్నారు. రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్‌తో కలిసి ఆయన 'భారత్-రష్యా వాణిజ్య, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సాంస్కృతిక సహకార అంతర్-ప్రభుత్వ కమిషన్' 27వ సమావేశానికి సహ-అధ్యక్షత వహిస్తారు. ఈ పర్యటనలో భాగంగా డాక్టర్ జైశంకర్ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌ను కూడా కలుసుకుని, ప్రాంతీయ ప్రపంచ అంశాలపై పరస్పర అభిప్రాయాలను పంచుకుంటారు.

**NSD**

---------------------------

**AMIT SHAH – NSSC**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో జరగనున్న 9వ జాతీయ భద్రతా వ్యూహాల సదస్సులో పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు భౌతిక వర్చువల్ విధానాలను మిళితం చేస్తూ హైబ్రిడ్ ఫార్మాట్‌లో కొనసాగనుంది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ భద్రతా దళాలు పోలీసు బలగాలకు చెందిన 850 మందికి పైగా అధికారులు ఈ సదస్సులో పాల్గొని, జాతీయ భద్రతకు ఎదురవుతున్న సమకాలీన అంశాలు సవాళ్లపై చర్చించనున్నారు.

**NSD**

----------------------------

**ICMR- INFLUENZA**

H1N1కి సంబంధించి ఎటువంటి కొత్త స్ట్రెయిన్ కూడా గుర్తించబడలేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్క్యులేషన్‌లో ఉన్న ఇన్‌ఫ్లుఎంజా స్ట్రెయిన్స్ అన్నీ కూడా ఉత్తర అర్ధగోళానికి సిఫారసు చేయబడిన వ్యాక్సిన్ స్ట్రెయిన్స్‌తో సరిగ్గా సరిపోలుతున్నాయని తెలిపింది. ఐసీఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్తల ప్రకారం, ఈ వైరస్‌లు 2025 సంవత్సరం నుంచే చలామణిలో ఉన్నాయి. H1N1తో సహా సీజనల్ ఇన్‌ఫ్లుఎంజా అనేది సాధారణంగా స్వయంగా తగ్గిపోయే స్వభావాన్ని కలిగి ఉంటుందని ICMR పేర్కొంది. జ్వరం, దగ్గు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటివి దీని సాధారణ లక్షణాలని, తగినంత విశ్రాంతి సరైన జాగ్రత్తలు తీసుకుంటే చాలా మంది త్వరగా కోలుకుంటారని వెల్లడించింది. అయితే, చిన్న పిల్లలు, వృద్ధులు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అనారోగ్య సమస్యల బారిన పడే ముప్పు ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరించారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఎక్కువ రోజులు తగ్గకుండా ఉంటే, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**NSD**

----------------------------

**NSDC- AI AND SKILL TRAINING**

అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కల్టస్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా దేశవ్యాప్తంగా క్లౌడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని ప్రకటించాయి. ఏడబ్ల్యూఎస్ డిజిటల్ ట్రైనింగ్ కంటెంట్ ద్వారా 1 లక్ష 50 వేల మంది అభ్యర్థులకు ప్రాథమిక ఏఐ క్లౌడ్ పరిజ్ఞానాన్ని అందించడం, అలాగే ప్రోగ్రామ్ ద్వారా 10 వేల మందికి ఇంటెన్సివ్ జాబ్-రెడీ శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ.. అవకాశాలు భౌగోళిక పరిస్థితులు లేదా నేపథ్యం ఆధారంగా కాకుండా అందరికీ అందుబాటులో ఉండే 'వికసిత్ భారత్' దక్పథానికి ఈ కార్యక్రమం అద్దం పడుతుందని పేర్కొన్నారు. భారతదేశం నూతన ఆవిష్కరణలు, సాంకేతికత ప్రతిభకు గ్లోబల్ హబ్‌గా మారుతున్న తరుణంలో, టైర్-2, టైర్-3 పట్టణాల యువత కూడా భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పొందేలా సన్నద్ధం కావడం ఎంతో కీలకమని ఆయన అన్నారు.

**NSD**

**---------------------------**

**NGT- NEW RULES- GANGA**

గంగా నది పరిరక్షణకు సంబంధించిన నిబంధనలలో ఇటీవల చేసిన మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) నోటీసులు జారీ చేసింది. ఎన్జీటీ ఛైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాష్ శ్రీవాస్తవ, నిపుణ సభ్యుడు అఫ్రోజ్ అహ్మద్‌లతో కూడిన ధర్మాసనం ఈ నెల ప్రారంభంలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను పరిగణనలోకి తీసుకుంది. నది దాని ఉపనదుల వెంట ఉన్న కీలకమైన 'నిర్మాణ రహిత ప్రాంతాన్ని' (no-construction zone) ఈ నోటిఫికేషన్ ద్వారా తొలగించారని ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుత పర్యావరణ నిబంధనలు, ఎన్జీటీ రాజ్యాంగ కోర్టుల పూర్వ తీర్పులు, 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం, అలాగే అసలు నోటిఫికేషన్‌కు విరుద్ధంగా ఈ మార్పులు ఉన్నాయని హరిత ట్రిబ్యునల్ పేర్కొంది.

**NSD**

**---------------------------**

**SONOWAL- KALA FESTIVAL**

భారతదేశ సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేయడంలో దేశం గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో కళలు, సంస్కృతి అత్యంత కీలకమని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలోని నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో జరిగిన 'కళా-తరంగిణి: ది ఢిల్లీ కళా ఫెస్టివల్ 2026' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాపురుష్ శ్రీమంత శంకరదేవ్‌కు చెందిన 'పారిజాత హరణ్' అంకియా నాటకాన్ని ప్రదర్శించేందుకు దేశం నలుమూలల నుంచి కళాకారులు ఎంతో భక్తిభావంతో తరలివచ్చారని సోనోవాల్ కొనియాడారు. కళ, సంస్కృతి, నృత్యం, సంగీతం ద్వారా సాంస్కృతిక విలువలను సమాజంలోకి తీసుకురావడానికి శ్రీమంత శంకరదేవ్ అనేక విశేష కృషి చేశారని మంత్రి గుర్తుచేశారు. 21వ శతాబ్దంలో భారత్ ప్రపంచం ముందు సముచిత గౌరవంతో నిలవడానికి మన సుసంపన్నమైన సాంస్కృతిక సంప్రదాయాలే కారణమని ఆయన పేర్కొన్నారు.

**BYTE- SARBANANDA SONOWAL**

**NSD**

---------------------------

**KAILASH MANSAROVAR YATRA CONCLUDES**

సిక్కింలోని నాథూలా మార్గ్ (Nathu La route) గుండా సాగిన కైలాస మానససరోవర యాత్ర నేటితో ముగిసింది. ఈ యాత్రలో మొత్తం 10 విడతలుగా 464 మంది భక్తులు యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. జూన్ 20న ప్రారంభమైన ఈ యాత్ర, చివరి విడత యాత్రికులు గ్యాంగ్‌టక్‌కు తిరిగి రావడంతో ముగిసింది.

**NSD**

---------------------------

**NT. KAZAKHSTAN ELECTION**

జకిస్తాన్ తన నూతన ఏకసభ పార్లమెంట్ అయిన 'కురుల్తై' తొలి ఎన్నికలను ముగించింది. దేశ పార్లమెంటరీ వ్యవస్థలో భారీ మార్పుల అనంతరం జరిగిన ఈ ఎన్నికల్లో 74.19 శాతం పోలింగ్ నమోదైంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ముగియడంతో కజకిస్తాన్ చేపట్టిన సమగ్ర రాజ్యాంగ సంస్కరణల్లో భాగంగా ఏర్పాటైన నూతన పార్లమెంట్ 'కురుల్తై' తొలి ఎన్నికలు ముగిశాయి.

**NSD**

---------------------------

**CRICKET - IND-SL**

కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో, చివరి టెస్టు మ్యాచ్‌లో భారత్ నేడు మొదటి ఇన్నింగ్స్‌ను 300 పరుగుల ఓవర్‌నైట్ స్కోరు (5 వికెట్ల నష్టానికి) తో పునఃప్రారంభించనుంది. నిన్న సాయంత్రం ఆట ముగిసే సమయానికి ధృవ్ జురెల్, సరాన్ష్ జైన్ క్రీజులో అజేయంగా నిలిచారు. దేవ్‌దత్ పడిక్కల్ వరుసగా రెండో టెస్ట్ సెంచరీ సాధించి, 193 బంతుల్లో 117 పరుగులు చేయగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అర్ధశతకం నమోదు చేశారు.

**NSD**

---------------------------

**HOCKEY WORLD CUP**

నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టెల్వీన్ వేదికగా జరిగిన ఎఫ్ఐహెచ్ (FIH) హాకీ ప్రపంచ కప్ రెండో రౌండ్ చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన హోరాహోరీ పోరులో భారత మహిళల జట్టు గోల్స్ ఏవీ నమోదు కాకపోవడంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించి, టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ ఫలితంతో ఎక్కువ గోల్స్ సాధించిన మెరుగైన రికార్డు ఆధారంగా ఆస్ట్రేలియా సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది.

**NSD**

---------------------------

**GOYAL JAPAN VISIT**

Commerce and Industry Minister Piyush Goyal will be on a four-day visit to Japan from today till the 27th of this month travelling to Tokyo, Nagoya and Osaka, leading India's largest-ever business delegation to Japan. The delegation comprises more than 200 business representatives and spanning sectors ranging from manufacturing, semiconductors, clean energy and steel to automotive, financial services, healthcare and start-ups. The Commerce and Industry Ministry said that the visit reflects the

scale of ambition both nations bring to their Special Strategic and Global Partnership, and comes at a time when India and Japan are looking to significantly deepen trade and investment ties. In Tokyo, the Minister will hold a series of meetings with the top leadership of major Japanese conglomerates and industrial houses that have long been partners in India's growth, alongside a round-table with Keidanren (Japan Business Federation), the apex body representing over 1,500 leading Japanese companies. Mr Goyal will also hold bilateral talks with his counterpart, Minister of Economy, Trade and Industry Akazawa Ryosei and call on senior members of the Japanese Government and Parliament, besides interacting with the Indian community in Japan. In Nagoya, the Minister will lead a roadshow with Chukeiren (Central Japan Economic Federation) and the Nagoya Chamber of Commerce and Industry, and engage with the Aichi Prefecture leadership and major manufacturing investors in the automotive and steel sectors. The visit will conclude in Osaka with an Investors and Business Roadshow, along with meetings with leading Japanese companies across electronics, industrial and consumer sectors, aimed at showcasing opportunities across India's manufacturing, clean energy and consumer markets. The Ministry said that Mr Goyal's visit, backed by an unprecedented business delegation of more than 200 representatives cutting across sectors, is expected to give fresh momentum to bilateral trade and investment ties. It added that the visit will also open new avenues of cooperation in high-technology manufacturing and next-generation industries - sectors central to India's vision of Atmanirbhar Bharat and Viksit Bharat at 2047.

**EVE JAISHANKAR-RUSSIA VISIT:** External Affairs Minister S. Jaishankar has reached Moscow for a two-day visit to Russia. The Minister will co-chair the 27th Session of the India-Russia Inter-Governmental Commission on Trade, Economic, Scientific, Technological and Cultural Cooperation with Russian First Deputy Prime Minister Denis Manturov. During the visit, Dr Jaishankar will also meet Russian Foreign Minister Sergey Lavrov and exchange perspectives on regional and global issues.

**AMIT SHAH – NSSC:** Union Home Minister Amit Shah will attend the 9th National Security Strategies Conference in New Delhi today. The two-day conference will be held in hybrid format, combining physical and virtual modes. Over 850 officers from various security forces and police forces from across the country will deliberate on various contemporary matters and challenges to national security during the conference

**SONOWAL- KALA FESTIVAL:** Union Minister Sarbananda Sonowal has emphasised the importance of art and culture in strengthening India's cultural identity and projecting the country's rich heritage before the world. Speaking at Kala-Tarangini: The Delhi Kala Festival 2026 at the National School of Drama in New Delhi, Mr. Sonowal said artists from across the country had gathered with devotion to present Mahapurush Srimanta Sankardeva's 'Parijat Haran' Ankiya Nat. Mr. Sonowal expressed his heartfelt gratitude to all the participating artists and said devotion gives strength, peace, knowledge, tolerance, simplicity and positivity.

**BYTE- SARBANANDA SONOWAL**

He said Srimanta Sankardeva took several steps to bring cultural values to society through art, culture, dance and music. Mr. Sonowal said the saint's contribution continues to inspire the country and has helped enrich India's cultural heritage. The Minister said India's rich cultural traditions have enabled the country to present itself before the world with dignity in the 21st century.

**KAILASH MANSAROVAR YATRA CONCLUDES:** The Kailash Mansarovar Yatra through Sikkim's Nathu La route concluded today with 464 pilgrims completing the pilgrimage in 10 batches. The yatra, which began on 20th June, concluded with the return of the final batch of pilgrims to Gangtok. The pilgrims visited Mount Kailash and Lake Manasarovar in the Tibet Autonomous Region of China.

**NT. KAZAKHSTAN ELECTION:** Kazakhstan has concluded its first election to the new unicameral Kurultai, with turnout reaching 74.19 per cent, as vote counting begins following a major overhaul of the country's parliamentary system. All polling stations across the country have closed, bringing to an end the first election to the Kurultai, the new parliament created as part of Kazakhstan's sweeping constitutional reform.

**CRICKET - IND-SL:** In Cricket, India will resume their first innings at the overnight score of 300 for 5 against hosts Sri Lanka in the second and final Test in Colombo today. Earlier, Dhruv Jurel and Saransh Jain remained unbeaten when stumps were drawn yesterday evening. Devdutt Padikkal continued his impressive form, scoring his second consecutive Test century. He made 117 off 193 balls, while skipper Shubman Gill also scored a half-century. For Sri Lanka, Asitha Fernando took three wickets. Earlier, India won the toss and opted to bat. Madhya Pradesh all-rounder Saransh Jain made his Test debut for India, while Kamil Mishara debuted for Sri Lanka. India won the first Test by 165 runs and currently lead the two match series 1-nil. Team India will look to win the second Test and complete a series whitewash, while Sri Lanka will aim to level the series. India needs to win this match also to move into fourth place in the race for the 2025-27 World Test Championship final. Australia is at the top, followed by South Africa and New Zealand.

**HOCKEY WORLD CUP:** In the FIH Hockey World Cup, the Indian women's team crashed out after being held to a goalless draw by Australia in their final second-round match at Amstelveen, The Netherlands last night. The result sent Australia into the semifinals on the basis of more goals scored. With the Netherlands having knocked China out with a 4-1 win earlier in the day, it was a straight shootout between India and Australia for the semifinal spot. India needed a win, while Australia only had to avoid defeat to progress, having scored more goals than their opponents. The draw was enough for Australia to seal the final semifinal spot, while India's semi-final hopes were dashed. The Netherlands and Australia have advanced to the semi-finals and India finished third in Pool E and will now contest the fifth-place playoff on Thursday at the Wagener

Hockey Stadium. Their opponents will be the third-placed team from Pool F, which will be determined after today's matches.

**WOMEN'S CHAMPIONS LEAGUE 2026-27:** Indian football club East Bengal entered the main draw of the AFC Women's Champions League 2026-27 by beating Malaysia's Sabah Football Club 2-0 in their final Group A preliminary-stage match in Kota Kinabalu, today. The win helped East Bengal earn successive group stage qualification in the AWCL. East Bengal now have both their men's and women's teams competing in the AFC group stages in the same season. The men's team, who won the Durand Cup today, will compete in the AFC Champions League Two 2026-27 main stage. East Bengal will now enter a separate draw in September, with matches set to begin in November.The 12 teams in the main draw will be divided into three groups of four for the AFC Women's Champions League 2026-27 season.

**ICMR- INFLUENZA:** Indian Council of Medical Research, ICMR has clarified that no new strain of H1N1 has been identified and there is no cause for panic. The Influenza strains currently circulating are also well matched with the vaccine strains recommended for the Northern Hemisphere. According to senior scientists at the ICMR, these viruses have been in circulation since the year 2025. According to ICMR, seasonal influenza, including H1N1, is mostly self-limiting. Common symptoms include fever, cough, headache and body ache, and most people recover with appropriate care and rest. The medical body stated that young children, elderly persons and individuals with underlying medical conditions may be at greater risk of complications. If symptoms persist, worsen or become severe, timely consultation with a doctor is advised. ICMR said that the situation is being closely monitored through regular surveillance, and necessary public health measures are being undertaken.

**NSDC- AI AND SKILL TRAINING**: The National Skill Development

Corporation (NSDC) and Cultus Education have announced the launch of a nationwide cloud and Artificial Intelligence skilling initiative in collaboration

with Amazon Web Services (AWS). The programme aims to provide foundational AI and cloud literacy to one lakh 50 thousand learners through AWS digital training content and to offer intensive, job-ready training to ten thousand participants through the AWS re/Start program. Skill Development and Entrepreneurship Minister Jayant Chaudhary said the initiative reflects the vision of Viksit Bharat, where access to opportunities is not determined by geography or background. He noted that as India moves towards becoming a global hub for innovation, technology and talent, it is essential that country's youth in Tier 2 and Tier 3 towns also get the opportunity to equipped themselves with the skills needed for the jobs of the future. The initiative will cover all States and Union Territories, with special focus on youth in underserved communities.

**NGT- NEW RULES- GANGA**: The National Green Tribunal (NGT) has sought a response from the Centre over a petition challenging recent changes to rules governing the protection of the Ganga river. A bench headed by NGT Chairperson Justice Prakash Shrivastava, along with expert member Afroz Ahmad, took note of the notification issued earlier this month, allegedly removing the crucial no-construction zone along the river and its tributaries. The green tribunal observed that the change was alleged to be contrary to existing environmental rules, earlier judgments of the NGT and constitutional courts, the Environment (Protection) Act, 1986, and the original notification. It has been argued before NGT that the amended notification removed the no-construction provision contained in the original rules and that it wrongly defined active floodplain based on a "one-in-five-year return period" which refers to a flood event that has a 20 percent probability of occurring in a year. The matter will be heard on the coming 27th October.